# వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటాలి

ఆంధ్రప్రభ - 1/7/04

రావికమతం, జూన్ 30 : మానవజాతి మనుగడకు గాలి తరువాత ప్రాధాన్యత గల నీరును అత్యంత పొదుపుగా వాడు కోవాలని గుడివాడ సర్పంచ్ ఐ.కన్నం నాయుడు పిలుపునిచ్చారు. సంఘ మిత్ర డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలో బుధవారం మట్టవానిపాలెంలో నీరు ప్రాణాదారం అన్న అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

ఈసందర్భంగా మాట్లాడుతూ రోజు రోజుకు ఇంకిపోతున్న భూగర్భ జలాల స్థాయి ఆందోళన కల్గిస్తుందన్నారు. వాతవరణ కాలుష్యం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి త్రాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్నా ప్రస్తుత నేపథ్యంలో నీటి బోట్టు సైతం వృదాకాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి వాడుక నీరు తిరిగి భూమిలోకి ఇంకింపచేయాలని కోరారు. అలాగే వాతావరణ సమతుల్యానికి చెట్లు విరివిగా పెంచాలని కోరారు.

అసోసియేషన్ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ రావికమతం మండలంలో మట్టవానిపాలెం, గర్నికం, మేడివాడ, దొండపూడి గ్రామాల్లో తమ సంస్థ ఆధ్వర్యంలో నీరు ప్రాణధారం అన్న అంశంపై విజ్ఞలచే సెమినార్‌లు నిర్వహించే నీటిని సంరక్షించే బాధ్యత తీసుకుంటున్నామన్నారు.

# స్వచ్ఛంద సంస్థల కృషి శ్లాఘనీయం




రావికమతం, జూలై 6 (న్యూస్‌లీడర్): భూగర్భ జల వనరులు పెంచడానికి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి శ్లాఘనీయమని దొండపూడి సర్పంచ్ చిన్నం అప్పారావు అన్నారు. 'సమిధ' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలం లోని దొండపూడిలో 'నీరు-ప్రాణాధారం' అంశంపై ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఇంటింట ఇంకుడు గుంటలు తీయడానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ అన్నారు. సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ నీటిపొదుపు, జల వనరులను పెంచేందుకు ప్రజలను చైతన్యం చేయడానికి మండలంలో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మహిళా, యువజన సంఘాల సభ్యులు హాజరయ్యారు.

లీడర్ - 7/7/04

# నీటి పొదుపుపై ర్యాలీ




నీటి సంరక్షణపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రావికమతం, జూలై 4 : జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా మండలంలో మేడిచాడ గ్రామంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని కోరుతూ సంఘమిత్ర డవలెప్‌మెంట్ అసోసియేషన్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నీరు-ప్రాణాధారమని నినాదాలు చేస్తూ గ్రామంలో నలుమూల తిరిగారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈఅసోసియేషన్ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వాడుక నీరు తరిగి ఇంకుడు గొయ్యిల ద్వారా భూమిలోకి ఇంకింపచేయాలని కోరారు. తమ సంస్థ తరుపున ప్రభుత్వ బోర్లు వద్ద ఇంకుడు గుంతలు తీయించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే నీరు ప్రాముఖ్యత తెలియచేయడమేకాక, త్రాగు, సాగునీరు సంరక్షణలపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇస్తూ, గ్రామీణులకు లఘు చిత్రాల ద్వారా నీటిని ఏవిధంగా సద్వినియోగ పరచుకోవాలన్నది తెలియచేస్తామన్నారు.

విశాఖపట్నం

వార్త

శనివారం 4, జూన్ 2005 | 12 పేజీలు




## పర్యావరణ జాగృతి కార్యక్రమం

రావికమతం, జూన్ 3 (ప్రభాతవార్త) :

మండలంలోని మేడివాడ గ్రామంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. సుమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆ గ్రామంలోగల స్వెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల సభ్యులతో సమావేశమై గృహాలలో వాడి పారవేసే వ్యర్థ పదార్థాలను మహిళలు వీధులలో వేయకుండా పొదుపుగా ఒకచోట వేసినట్టయితే అది మంచి ఎరువుగా తయారవడమేకాకుండా వీధులు పరిశుభ్రంగా వుంటాయన్నారు. మహిళలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ఇకపై ఈ కార్యక్రమాన్ని నెలనెలా నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ కార్యదర్శి డి.వీరభద్రరావు, స్వెషల్ గ్రూపు సభ్యులు బుంగా జయ, త్రినాధరావు గణష్ తదితరులు పాల్గొన్నారు.


సంచలన వార్తాపత్రిక లీడర్

విశాఖపట్నం 4 జూన్ శనివారం 2005


## వ్యర్థం కాదది సేంద్రీయం

రావికమతం, జూన్ 3 (న్యూస్‌లీడర్): గ్రామాల్లోని అంటువ్యాధులకు కారణమవుతున్న వ్యర్థ పదార్థాలను ఉపయోగించి సేంద్రీయ ఎరువులు తయారుచేయవచ్చని సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు సూచించారు. వ్యర్థ పదార్థాలను సక్రమంగా నిర్వహించే అంశంపై మండలంలోని మేడివాడలో శుక్రవారం మహిళలకు చైతన్య శిబిరం నిర్వహించారు. ఇళ్లల్లోని వ్యర్థ పదార్థాలు వీధుల్లో వేయడం వలన పారిశుధ్యం లోపించి డయేరియా, మలేరియా, కామెర్లు వంటి అంటువ్యాధులు వ్యాపిస్తున్నాయన్నారు. వీధులలోని వృధాగా ఉన్న స్థలాల్లో గుంటలు తీసి వాటిలో చెత్తవేయడం వలన పరిశుభ్రతతో పాటు సేంద్రీయ ఎరువులు తయారై డ్వాక్రా సంఘాలకు అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్వాక్రా సంఘం మహిళలు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి
విశాఖపట్నం
సోమవారం 6 జూన్, 2005 విశాఖపట్నం 3

# వ్యర్థ పదార్థాల వినియోగంతో కాలుష్య నివారణ

బుచ్చెయ్యపేట, జూన్ 5 : వ్యర్థాలను వృదాగా పడివేస్తుంటే అవి పేరుకు పోయి వాతావరణ కాలుష్యం ఏర్పడు తుందని పారిశ్రామికవేత్త గంధం నందగోపాల్ అన్నారు. మండలం లోని సమిధ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వ ర్యంలో పెదమదిన బాలకార్మిక విద్యా కేంద్రంలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలో ర్యాలీ జరిగింది. అనం తరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను వృదాగా పడవేయకుండా వాటిని తిరిగి విని యోగంలోకి తేవడం వలన వాతావర ణానికి ఎంతో మేలు చేకూరుతుంద న్నారు. ముఖ్యంగా ఘన వ్యర్థాల నుండి వర్మికంపోస్టును తయారు చేయడం వలన రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. ఈకార్యక్రమాన్ని సమిధ సచ్ఛంధ సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అధ్య క్షత వహించారు.





పెదమదిన సభలో మాట్లాడుతున్న పారిశ్రామికవేత్త గంధం నందగోపాల్

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యదర్శి దొండా రాంబాబు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లి మళ్ళ అచ్చింనాయుడు, పెదమదిన, నీలకంఠపురం సర్పంచ్‌లు, వియ్యపు అప్పారావు, పడాల అప్పలనాయుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు బుదిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జ్యోతిర్మయి ట్రస్ట్ సహాకారంతో గ్రామంలోని 30 మంది నిరుపేద మహిళలకు ఉచింగా చీర లను పంపిణీ చేసారు.

ఆంధ్రజ్యోతి

నర్సీపట్నం జోన్



శనివారం 3 6-5-2006

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించండి

కొండపాలెం(రోలుగుంట), మే 5(ఆన్‌లైన్): మండలంలోని కొండపాలెం గ్రామంలో శుక్రవారం స్థానిక 'సమిధ' స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ జాగ్రతి కార్యక్రమంలో భాగంగా చైతన్య సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సర్పంచ్ పిల్లా లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు గృహ వ్యర్థపదార్థాలు ద్వారా, పశువులు తినివదిలిపెట్టిన గడ్డి, పశువుల పేడతో ఏర్పడిన వానపాముల ద్వారా ఎరువులు తయారుచేసుకోవచ్చునని, తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించడానికి ఎంతో అవకాశం ఉందని, గ్రామంలో ప్రతీ ఒక్కరు ఆదిశగా ఆలోచించాలని ఆమె వివరించారు. సమిధ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో రోలుగుంట, రావికమతం మండలాల్లోని కొండపాలెంతోపాటు, కుసర్లపూడి, రోలుగుంట, బెన్నవరం, పిల్లవానిపాలెం, కోమళ్ళపూడి, లోసింగి, అర్ల తదితర గ్రామాలను ఎంపికచేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించడానికి వీడియోఫొటోలను, ర్యాలీల ద్వారా చైతన్య పరుస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది త్రినాథ్, గణేష్, వాసులతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈనాడు

విశాఖపట్నం

శనివారం 6 మే 2006

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

రోలుగుంట, మే 5 (న్యూస్‌టుడే): గృహాల్లో మిగిలిపోయే వ్యర్థ పదార్థాలు, పశువుల పేడలతో ఎరువు తయారుచేసుకొని రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని కొండపాలెం గ్రామ సర్పంచి పిల్లా లక్ష్మి తెలిపారు. మండలానికి చెందిన సమిధ ఆధ్వర్యంలో ఇక్కడ శుక్రవారం జరిగిన పర్యావరణ జాగృతి కార్యక్రమంలో ఆమె హాజరై ప్రసంగించారు. రసాయన ఎరువుల అధిక వాడకం వల్ల అనర్థాలే ఎక్కువగా ఉంటాయన్నారు. సమిధ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో రావికమతం, రోలుగుంట మండలాల్లోని గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది త్రినాథ్, గణేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి:7 సంచిక:276 విశాఖపట్నం మే 6 శనివారం 2006

## వ్యర్థంతో సేంద్రీయం తయారీ

రోలుగుంట, మే 5 (న్యూస్ లీడర్): మండలంలోని కొండపాలెం గ్రామంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమాన్ని సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామసర్పంచ్ పిల్లా లక్ష్మి మాట్లాడుతూ, మహిళలు ముఖ్యంగా గృహ వ్యర్థ పదార్థాలైన పశువులు తినివదిలిన గడ్డి, పేడ, వాన పాముల ద్వారా ఎరువులు తయారుచేసి వినియోగించడం ద్వారా రసాయనిక ఎరువులను తగ్గించాలని ఆమె కోరారు. సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ, ఘన, వ్యర్థ పదార్థాలతో కృత్రిమ ఎరువు తయారు చేసి ప్రజలను చైతన్య పరచడానికి తమ సంస్థ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ కార్యక్రమాలను కుసర్లపూడి, రోలుగుంట, లూసింగి, అర్ల గ్రామాల్లో కూడా నిర్వహించడం కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో త్రినాథ్, గణేశ్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి:7 సంచిక:286 విశాఖపట్నం మే 16 మంగళవారం 2006

## సమిధ ఆధ్వర్యంలో పర్యావరణ ర్యాలీ

నర్సీపట్నం రూరల్, మే 15 (న్యూస్‌లీడర్): సంఘమిత్ర డెవలెప్‌మెంట్ అసోసియేషన్ (సమిధ) ఆధ్వర్యంలో పర్యావరణ జాగృతి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా వ్యర్థ పదార్థాలు, యాజమాన్యంపై కరపత్రాలు, వీడియోషోలు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. రోలుగుంట మండలం అర్ల గ్రామంలో జరిగిన చైతన్య సదస్సులో సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో అడవులు కీలకపాత్ర వహిస్తాయని, వీటి అభివృద్ధికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. చెట్లు పెంచడం ద్వారా భూసారం కొట్టుకుపోకుండా ఉంటుందని, భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్నారు. సేంద్రీయ ఎరువు తయారీ, వాడకంపై రైతులు దృష్టి సారించాలని, రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది వాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
మంగళవారం 16 మే 2006

# సేంద్రీయ ఆధార పంటలకు గిరాకీ

నర్సీపట్నంరూరల్, మే 15 (న్యూస్‌టుడే): సేంద్రీయ ఎరువులు వినియోగించి పండించిన పంటలకు మార్కెట్‌లో గిరాకీ ఉందని సమిద స్వచ్ఛంద సేవాసంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఇక్కడకు సమీపంలోని అర్ల గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ ఖర్చుతోనే రైతులు వానపాముల తయారీ యూనిట్లని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తద్వారా రసాయన ఎరువుల ఖర్చు తగ్గుతుందని వివరించారు. రైతుమిత్ర సంఘాలకు వానపాముల ఎరువుల తయారీ కేంద్రాలు ఏర్పాటుకు ఆర్థికసాయం లభిస్తోందని తెలిపారు. వి.ఎస్.ఎస్.సభ్యులు, రైతు ప్రతినిధులకు తమ సంస్థ ద్వారా అవసరమైన శిక్షణ ఇస్తామని అన్నారు. చెట్లను పెంచడం ద్వారా భూసారం కొట్టుకు పోకుండా నివారించవచ్చున్నారు. అడవుల నరికివేత వల్ల అనేక దుష్ఫలితాలు వస్తున్నాయని వివరించారు. భూమికోత నివారించడానికి, భూగర్భ జలాలు పెంచడానికి చెట్లు పెంచడమే మార్గమని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు వాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణంపై జరిగిన సదస్సులో ప్రసంగిస్తున్న వీరభద్రరావు

ఆంధ్రభూమి



## నర్సీపట్నం

### ప్రాంతీయ వార్తలు

# ముగిసిన పర్యావరణ జాగృతి ర్యాలీ



సమిద ఆధ్వర్యంలో ఆర్లి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం, మే 15: సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పది రోజుల పాటు నిర్వహించిన పర్యావరణ జాగృతి కార్యక్రమాలు సోమవారం ముగిసాయి. ఈసందర్భంగా ఆర్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఘన వ్యర్థ పదార్థముల యాజమాన్యంపై కరపత్రాన్ని విడుదల చేసి, వీడియో షోల ద్వారా ప్రజలను చైతన్యం చేశారు. ముగింపు సమావేశాన్ని ఆర్లి గ్రామంలో నిర్వహించారు. ఈసమావేశంలో సమిద స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అడవులు కీలకపాత్ర వహిస్తాయన్నారు. ప్రతీ ఒక్కరు అడవుల పరిరక్షణ, అభివృద్ధికి పూనుకోవాలని, దీని వలన భూ సారం పోకుండా ఉండడంతోపాటు భూ కోతను నివారించవచ్చని చెప్పారు. తద్వారా భూ గర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. ప్రతీ ఒక్కరు సేంద్రియ ఎరువుల తయారీపై దృష్టి సారించాలని, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని పిలుపునిచ్చారు. వ్యర్థ పదార్థములతో సేంద్రియ ఎరువులు తయారు చేసి ఆదాయ మార్గాలను అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. గృహ వ్యర్థ పదార్థములతో వర్మికంపోస్టు తయారు చేసుకోవచ్చని, ఇందుకోసం వి.ఎస్.ఎస్. సభ్యులకు రైతు మిత్ర సభ్యులకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో సంస్థ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

మంగళవారం 16-5-2006

# 'పర్యావరణాన్ని పరిరక్షించాలి'

(ప్రజాశక్తి విలేకరి-రేలుగుంట)

అడవుల పరిరక్షణకూ, అభివృద్ధికీ కృషి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని సమిద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. మండలంలోని ఆర్ల గ్రామంలో సోమవారం జరిగిన పర్యావరణ జాగృతి ముగింపు కార్యక్రమం ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో అడవులు కీలకపాత్ర వహిస్తాయని అన్నారు. భూమి సారం కోల్పోకుండా, కోతకు గురికాకుండా అడవులు కాపాడుతాయని చెప్పారు. భూగర్భజలాల అభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. సేంద్రియ ఎరువుల తయారీపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కోరారు. వ్యర్థ పదార్థాలతో సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్లలో ర్యాలీ జరిగింది. సంస్థ సిబ్బంది వాసు, గణేష్, రైతులు పాల్గొన్నారు.



సమిద ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రభ
విశాఖపట్నం
బుధవారం 7 మార్చి 2007 ❋ 8 పేజీలు

# వర్మీకంపోస్టుతో మహిళలకు ఆదాయం

**రోలుగుంట, మార్చి 6 (కె.ఎన్.ఎన్.):** వ్యర్థాలతో వర్మీకంపోస్టు తయారు ద్వారా మహిళలు అదాయం సమకూర్చుకోవచ్చునని సమిద స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. మండలంలోని కొంతలం గ్రామంలో సమిధ, డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ, కేంద్ర పర్యావరణ అటవీమంత్రిత్వశాఖ సహకారంతో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థ పదార్థముల యాజమాన్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ, గృహంలో వినియోగించే వస్తువులు మిగులు పదార్థాలను రోడ్లపై పడవేయకుండా సక్రమ పద్ధతిలో వినియోగించి వర్మీకంపోస్టు ఎరువుగా మార్చుకుంటే మంచిదన్నారు. ఈ విధానం అవలంభించడం ద్వారా పరిసరాల పరిశుభ్రత కూడా జరుగుతుందన్నారు. వ్యవసాయంలో ఈ ఎరువులు ఉపయోగించే మంచి దిగుబడి కూడా సాధించవచ్చునని సూచించారు. వానపాముల ద్వారా ఎరువులు తయారు చేయు విధానాన్ని లఘు చిత్రముల ద్వారా రైతులకు చూపించడం జరుగుతుందని, ఆశక్తి గల రైతులు ఈ ఎరువుల తయారీలో శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గనేష్ తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
సంపుటి:8 సంచిక:217 విశాఖపట్నం మార్చి 7 బుధవారం 2007

# పర్యావరణ పరిరక్షణలో 'సమిద'

రోలుగుంట, మార్చి 6 (న్యూస్‌లీడర్): మండలంలోని కొంతలం గ్రామంలో సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సమిద కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ గృహవ్యర్థములు అరుబైట వేయకుండా సక్రమ పద్ధతిలో వినియోగించి వర్మీ కంపోస్టు ఎరువుగా తయారు చేసి ఆదాయం పొందవచ్చునని సూచించారు. వానపాములతో ఎరువుల తయారీ శిక్షణ ఇస్తామని తెలిపారు. హైదరాబాద్ డెక్కన్ డవలెప్‌మెంట్ సొసైటీ, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ సత్కారంతో జరిగిన ఈకార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

విశాఖపట్నం
ప్రజాశక్తి
8 పేజీలు | బుధవారం 7-3-2007

## ఘన వ్యర్థపదార్థాల యాజమాన్యంపై అవగాహనా సదస్సు

(ప్రజాశక్తి విలేకరి–రోలుగుంట)

జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థపదార్థాల యాజమాన్యంపై అవగాహనా సదస్సు మండలంలోని కొంతలం గ్రామంలో మంగళవారం జరిగింది. సమిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర పర్యావరణ, అటవీశాఖ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ, గృహవ్యర్థ పదార్థాలను పారవేయకుండా వర్మీకంపోస్టు ఎరువుగా మార్చుకోవాలని సూచించారు. దీనివల్ల కొంత ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని అన్నారు. అడ్డసరం, పెద్దపేట, బుచ్చంపేట, కొండపాలెం, రోలుగుంట గ్రామాలలో కూడా ఇటువంటి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈనాడు
విశాఖపట్నం
బుధవారం 7 మార్చి 2007 | 16 పేజీలు

## వ్యర్థ పదార్థాలతో వర్మీ కంపోస్టు

రోలుగుంట, మార్చి 6 (న్యూస్‌టుడే): గృహాల్లో వినియోగించే పదార్థాల నుంచి వెలువడే వ్యర్థాలతో వర్మీ కంపోస్టు తయారు చేసుకోవచ్చని, ఇది మహిళలకే సాధ్యమని సమిధ సేవా సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు పేర్కొన్నారు. మండలంలోని కొంతలంలో మంగళవారం జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థ పదార్థాల యాజమాన్యం అనే అంశంపై అవగాహన సదస్సు జరిగింది. దీనిలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సమిధ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపదార్థాలను రహదారులపై వేయకుండా పెరటిలో క్రమ పద్ధతిలో వేస్తే సేంద్రియ ఎరువును తయారుచేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రభూమి
## విశాఖపట్నం

శనివారం 14 ఫిబ్రవరి, 2009 — 12 పేజీలు

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల ర్యాలీ

నర్సీపట్నం (రూరల్), ఫిబ్రవరి 13: పర్యావరణ పరిరక్షణ, వాతావరణం మార్పు పై విద్యార్థులు వి. శరభవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు జరిగింది. సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయ బృందాల సభ్యులకు, రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సమిద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అన్నారు.



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ ఒక్కరూ చెట్లు నాటాలని ప్రకృతిని కాపాడాలని కోరారు. ప్లాస్టిక్ ను వినియోగించడం పూర్తిగా మానుకోవాలని, వ్యర్థపదార్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవాలని, రసాయినిక ఎరువులను వాడడం పూర్తిగా తగ్గించుకోవాలని రైతులను కోరారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్య
## విశాఖ జిల్లా

14 ఫిబ్రవరి 2009 — శనివారం — పేజీలు 12

## వాతావరణ మార్పుపై అవగాహన

నర్సీపట్నం, మేజర్‌న్యూస్: సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యవరణ జాగృతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు, రైతులకు వాతావరణం మార్పుపై అవ గాహన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని దక్కన్ డవలప్‌మెంట్ హైదరాబాదు, పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ సహకారంతో నిర్వహించినట్లు సంస్థ కార్యదర్శి వీరభద్రరావు తెలిపారు. రోలుగుంట మండలంలో కొండపాలెం, వి.శరభవరం, కంచుగుమ్మల, అద్దచారం తదితర గ్రామాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
విశాఖపట్నం
శనివారం 14 ఫిబ్రవరి 2009 12 పేజీలు

# పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

**రోలుగుంట:** ప్రస్తుతం అన్ని అవసరాలకు ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరి అయిందని దీన్ని వాడటంవల్ల పర్యావరణంలో ఎంతో ముప్పు ఏర్పడుతుందని సమిద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. మండలంలోని శరభవరంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా సమిద సంస్థ ఆధ్వర్యంలో 'పర్యావరణ పరిరక్షణ వాతావరణంలో మార్పు' అనే అంశంపై రైతులకు, స్వయం సహాయక బృందాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సమిద సంస్థ కార్యదర్శి వీరభద్రరావు ప్రసంగిస్తు ప్రతీ ఒక్కరు చెట్లు నాటాలన్నారు. రసాయన ఎరువుల వినయోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. అంతకుముందు గ్రామంలో పర్యావరణంపై ర్యాలీ నిర్వహించారు.



పర్యావరణంపై శరభవరంలో విద్యార్థుల ర్యాలీ

## 'సమిద' స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో

# రైతులకు చైతన్య సదస్సు

నర్సీపట్నం,ఫిబ్రవరి 13(న్యూస్‌లీడర్): మండలంలోని వి.శరభవరం గ్రామంలో 'సమిద' స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమం రైతులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు 'పర్యావరణం పరిరక్షణ -వాతావరణ మార్పు' అనే అంశంపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ నేడు పర్యావరణ పరిరక్షణ అందరీ బాధ్యతని పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అందుకోసం ప్రతిఒక్కరూ చెట్లును నాటాలని, ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించాలని, జలవనరులను పరిరక్షించుకోవాలని, మరియు క్రిమి సంహారక మందుల వాడకం పూర్తిగా తగ్గించాలని ఆయన కోరారు. పురాతన ఆహార పంటలను తిరిగి తెచ్చుకోవాలని, అంతరించిపోతున్న వృక్షజాతులను, పక్షి జాతులను కాపాడుకోవాలని ముఖ్యంగా వ్యర్థ పదార్థాల ను తిరిగి వినియోగించుకోవాలని తద్వారా కొంత ఆదాయం పొందవచ్చని తెలిపారు. అనంతరం గ్రామం లో ర్యాలీనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది చిరంజీవి, నాయుడు, రాజు, వసంత, రమణమ్మ మరియు స్కూల్ విద్యార్థులు, మహిళలు, రైతులు తదితర్లు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమం రోలుగుంట, కొండపాలెం, దిబ్బలపాలెం, కంచుగుమ్మ ల,అడ్డసారం, పెదపేట, గర్నికం గ్రామాల్లో నిర్వహించ డం జరుగుతుందని వివరించారు.

విశాఖపట్నం

ఆంధ్రప్రభ

గురువారం 4 ఫిబ్రవరి 2010 ● 16 పేజీలు

# పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**రోలుగుంట, ఫిబ్రవరి 3 (కె.ఎన్.ఎన్) :** మండలంలో సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా డెక్కన్ డెవలంమెంట్ సొసైటీ హైదరాబాద్, భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ వారి సహకారంతో గుర్రంపేట గ్రామంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న స్థానిక మండల పరిషత్ ప్రధానోపాద్యాయులు శ్రీనువాసరావు మరియు స్థానిక ఉపసర్పంచ్ మాకిరెడ్డి లక్ష్మణమ్మూర్తి పాల్గొన్నారు. ముందుగా ప్రధానోపాద్యాయులు శ్రీనువాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా చెట్లను నరికివేత పూర్తిగా నిరోధించాలని అదే విధంగా ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని, అదే విధంగా ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ నేడు పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యతగా భావించాలని, అదే విధంగా నేడు ప్రపంచం మొత్తం పారిశ్రామికీకరణలో భాగంగా, ఆర్థిక ప్రగతిసాధించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పర్యావరణంను పూర్తిగా కలుషితం చేస్తున్నారని, చెట్లను విరివిగా నరికివేస్తున్నారని, అనేక విధమైన కెమికల్ రసాయనాలతో పారిశ్రామిక ప్రగతి ముడిపడి ఉందన్నారు. ఆర్థిక అభివృద్ధి సాధించాలని ముఖ్య ఉద్దేశ్యంతో పర్యావరణంకు పూర్తిగా ముప్పు ఏర్పడిందని, అందువలన ప్రతీ ఒక్కరు చెట్లను నాటి వాటిని రక్షించాలని తద్వారా కార్బన్‌డై ఆక్సైడ్ శాతంను తగ్గించాలని, ఓజోన్ పొరను కాపాడుకోవాలని అన్నారు. అలాగే మనిషి జీవితంలో ప్లాస్టిక్‌కు విడదీయలేని బంధం ఉందని మనిషి నిత్యజీవితంలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిరోధించాలని ప్రతీ ఒక్కరు సంప్రదాయ ఇందనవనరులను వినియోగించాలని, రసాయనిక, ఎరువులు వినియోగం పూర్తిగా తగ్గించాలని అన్నారు. ఇప్పటికైనా మనం మేల్కొనాలని ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కొరకు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాయుడు, వెంకటలక్ష్మి, వాసంతి, రోకళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

విశాఖపట్నం

గురువారం 4 ఫిబ్రవరి 2010 12 పేజీలు

బుచ్చెంపేట(రోలుగుంట): వాతావరణంలో అసమతుల్యత వల్ల అతివృష్టి, అనావృష్టి, భూకంపాలు, సునామీలు వంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడుతున్నాయని గుర్రంపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అన్నారు. బుచ్చెంపేట పంచాయతీ శివారు గుర్రంపేటలో సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సమిద కార్యదర్శి వీరభద్రరావుతోపాటు సమిద సంస్థ ప్రతినిధులు నాయుడు, వెంకటలక్ష్మి, రోకళ్ల రాజు పాల్గొన్నారు.

సూర్య

విశాఖ జిల్లా

4 ఫిబ్రవరి 2010 | గురువారం | పేజీలు 12

# పర్యావరణపై అవగాహన అవసరం

రోలుగుంట, మేజర్‌న్యూస్: సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పర్యవరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా దక్కన్ డవలప్‌మెంట్ సొసైటీ హైదరాబాదు, భారత ప్రభుత్వ పర్యవరణ, అటవీ మంత్రిత్వశాఖ సహకారంతో గుర్రంపేట గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపియుపి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీను మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణలో భాగంగా చెట్లును నరికివేత పూర్తిగా నిరోధించాలని, అదే విదంగా ప్రతి ఒక్కర చెట్లును నరకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమిద స్వచ్ఛంధ సంస్థ కార్యదర్శి వీరభద్రరావు ప్రసంగించారు. సంస్థ ప్రతినిదులు నాయుడు, వెంకటలక్ష్మి, వాసంతి, రోకల రాజు తదితరులు పాల్గొన్నారు.

4 లీడర్

సంచలన వార్తా పత్రిక

విశాఖపట్నం,

గురువారం, 04 ఫిబ్రవరి 2010

# పర్యావరణంపై సదస్సు

నర్సీపట్నం, ఫిబ్రవరి 3 (న్యూస్‌లీడర్) : మండలంలోని సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గుర్రంపేట గ్రామంలో డెక్కన్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ మరియు భారత ప్రభుత్వ పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వశాఖ వారి సహకారంతో పర్యావరణ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ పాఠశాల హెచ్.ఎం శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మాకిరెడ్డి లక్ష్మణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముఖ్యంగా చెట్లను నరికవేత పూర్తిగా నిరోధించాలని, అదే విధంగా ప్రతిఒక్కరూ విరివిగా చెట్లను నాటాలని, ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించాలని కోరారు. అలాగే సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా భావించాలని, అదేవిధంగా నేడు ప్రపంచం మొత్తం పారిశ్రామికీకరణలో భాగంగా ఆర్థిక ప్రగతి సాధించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో పర్యా వరణంను కలుషితం చేస్తున్నారని, చెట్లను విరివిగా నరికివేస్తున్నారని, అందువలనే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని అన్నారు. పర్యావరణం మెరుగు పరిచేందుకు చెట్లను అధికంగా నాటాలని, కార్బన్ డైఆక్సైడ్ శాతం తగ్గించాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నాయుడు, వెంకట లక్ష్మి, వాసంతా, రోకళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.


విశాఖపట్నం
ప్రజాశక్తి
8 పేజీలు
సోమవారం 22-2-2010

# 'పర్యావరణ పరిక్షణకు కృషి చేయాలి'

ప్రజాశక్తి - రొలుగుంట

పర్యావరణ పరిక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సమిధ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి.వీరభద్రరావు అన్నారు. డెక్కన్ డెవలప్‌మెంటు సొసైటీ భారత పర్యావరణం అటవీ మంత్రిత్వ శాఖ వారి సహకారంతో రైతులకు వాతారవణ మార్పుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగం తగ్గించాలన్నారు. సేంద్రియ ఎరువులు వినియోగించాలని సూచించారు. ప్రతి రైతు వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేసుకోవాలన్నారు. ఈ ఎరువు తయారీకి సంస్థ సహకారం తీసుకోవాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో 10 గ్రామాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దరిత్రి సంస్థ కార్యదర్శి నానాజీ, ఎస్ఆర్‌డిఎస్ కార్యదర్శి సత్యనారాయణ, సంస్థ సిబ్బంది నాయుడు, వసంత, ఎం.లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి



విశాఖపట్నం
గురువారం, 4 ఫిబ్రవరి 2010 విశాఖపట్నం
12 పేజీలు

# మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

రోలుగుంట, ఫిబ్రవరి 3: మొక్కలు నాటి ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని బుచ్చింపేట ఉప సర్పంచ్ మాకిరెడ్డి లక్ష్మణమూర్తి కోరారు. జాతీయ పర్యావరణ జాగృతి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ సహకారం సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో గుర్రంపేటలో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ చెట్లు నరికివేత ఎక్కువగా ఉందని దీని వలన పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ఈ మేరకు ప్రతీ వ్యక్తి ఖాళీ ప్రాంతాల్లో విధిగా మొక్కలు నాటాలన్నారు. సమిద కార్యదర్శి డి.వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా విస్మరించి గోనె, గుడ్డ బ్యాగులను వాడాలన్నారు. వ్యవసాయ శాఖలో రసాయినిక ఎరువులు వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్. ఎం. శ్రీనివాసరావు, నాయుడు, అప్పలనర్స, వాసంతి, రోకల్లరాజులు పాల్గొన్నారు.

# ఆంధ్రభూమి

## విశాఖ జిల్లా

సోమవారం, 22 ఫిబ్రవరి 2010 | 12 పేజీలు

### మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

రోలుగుంట, ఫిబ్రవరి 21: మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి వ్యక్తి సహరించాలని సమిద స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వీర భద్రరావు కోరారు. మేజర్ పంచాయతీ రోలుగుంటలో ఆదివారం సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెక్కన్ డవలప్‌మెంట్ సొసైటీ, పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ సహకారంతో అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సమిద కార్యదర్శి వీరభద్రరావు రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని, అలాగే రసాయనిక ఎరువులు, క్రిమ సంహారక మందులు వినియోగం తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. ఈమేరకు ప్రతి రైతు వర్మీ కంపోస్టు ఎరువులు తయారు చేసుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పది గ్రామాల్లో వర్మీ కంపోస్టు తయారీకి శిక్షణ ఇస్తున్నామని, రైతులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో దరిత్ర సంస్థ కార్యదర్శి నానాజి, యస్. ఆర్. డి. ఎస్. సంస్థ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది నాయుడు, వాసంతి, వెంకట లక్ష్మిలు పాల్గొన్నారు.

# ఈనాడు

## విశాఖపట్నం

సోమవారం 22 ఫిబ్రవరి 2010 | 12 పేజీలు

### ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలి

రోలుగుంట: ప్లాస్టిక్ వినియోగం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని వీటి వినియోగాన్ని నిరోధించాలని సమిధ సంస్థ కార్యదర్శి వీరభద్రరావు పేర్కొన్నారు. డెక్కన్ డవలప్‌మెంట్ సారథ్యంలో సమిధసంస్థ అధ్వర్యంలో వాతావరణంలో మార్పులు అనే అంశంపై రోలుగుంటలో జరిగిన అవగాహన సదస్సులో వీరభద్రరావు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీఒక్కరూ మొక్కల్ని నాటాలన్నారు. కార్యక్రమంలో దరిత్రి సంస్థ కార్యదర్శి నానాజీ, ఎస్.ఆర్.డి.ఎస్. సంస్థ కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖపట్నం
ఆంధ్రప్రభ
సోమవారం 22 ఫిబ్రవరి 2010 16 పేజీలు

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషిచేయాలి

### సమిద కార్యదర్శి వీరభద్రరావు

**రోలుగుంట, ఫిబ్రవరి 21 (కె.ఎన్.ఎన్) :** రోలుగుంట గ్రామంలో సమిద స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో డెక్కన్‌డెవలప్‌మెంట్ సొసైటి మరియు భారత ప్రభుత్వ పర్యావరణం మరియు అటవీ మంత్రిత్వశాఖ వారి సహకారంతో రైతులకు వాతావరణమార్పు అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమిద కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని, అదే విధంగా ప్రతి ఒక్కరూ చెట్లను విరివిగా నాటాలని, ప్లాస్టిక్ వినియోగం నిరోధించాలని, రసాయన ఎరువులు, మరియు క్రిమిసంహారక మందులు వినియోగం తగ్గించాలని, సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని, అందుకొరకు ప్రతీ రైతు వర్మీకంపోస్టు ఎరువులు తయారుచేసుకోవాలని, దీని కోసం సంస్థ సహకారం తీసుకోవాలని కోరారు. సంస్థ ఆధ్వర్యంలో 10 గ్రామాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగిందన్నారు. అదే విధంగా సంస్థ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం కూడా నిర్వహించి గ్రామాలలో పలు చోట్ల చెట్లు నాటుట జరిగిందని వివరించారు. పర్యావరణ పరిరక్షణపై కరపత్రములతో మరియు వీడియో ప్రదర్శనలతో ప్రజలలో అవగాహన కల్పించుట జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దరిత్రి సంస్థ కార్యదర్శి నానాజీ, ఎస్.ఆర్.డి.ఎస్ సంస్థ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7
విశాఖపట్నం
సోమవారం 22-2-2010

## వృక్ష సంపదతోనే పర్యావరణ పరిరక్షణ

**రోలుగుంట, న్యూస్‌లైన్ :** ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షిం చాలని సమిద స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డి.వీరభద్రరావు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పు.. పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై రోలుగుంటలో సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వీరభద్రరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం అంతా నడుం బిగించి వృక్ష సంపదపై ఆసక్తి పెంచు కోవాలని కోరారు. ధరిత్రి సంస్థ కార్యదర్శి నానాజీ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం నిరోధించి రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు.